www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 3 సెప్టెంబర్ 2025

తిరుమల రెండో ఘాట్‌లో పునుగు పిల్లి మృతి

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల రెండో ఘాట్ రోడ్డులో పునుగుపిల్లి మృతి చెందింది. మంగళవారం తెల్లవారు జామున ఎనిమిదో కిలోమీటర్ హరిణి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని వాహనం ఢీకొని పునుగు పిల్లి మృతి చెందినట్టు ఫారెస్ట్

అధికారులు గుర్తించారు. పునుగుపిల్లి తైలాన్ని శ్రీవారి అభిషేక సేవలో వినియోగిస్తారు. దీంతో ఈ పునుగు పిల్లికి విశేష ప్రాధాన్యత ఉంది. అంతరించి పోతున్న అరుదైన జంతువులలో పునుగుపిల్లి కూడా ఒకటి. వాహనదారులు వేగంగా ఘాట్ రోడ్డులో ప్రయాణించడంతో ఈ ఘటనలు జరుగుతున్నాయని జంతుప్రేమికులు అంటున్నారు.

చిన్నబోనున్న చిత్తూరు



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 66 మండలాలతో కుప్పం నుండి నగరి వరకు రాష్ట్రంలో అతిపెద్ది రెండో జిల్లాగా ఉన్న చిత్తూరు జిల్లా విభజనలతో చిన్నబోనుందా అంటే అవుననే చెప్పాలి. గత ప్రభుత్వంలో జిల్లాల పున్వర్ విభజనతో ఉమ్మడి చిత్తూరు జిల్లా మూడు ముక్కలైంది. తిరుపతి, అన్నమయ్య జిల్లాలో కొన్ని మండలాలు కలిసి పోయాయి. ప్రస్తుతం 33 మండలాలతో ఉన్న చిత్తూరు జిల్లా కుటమి ప్రభుత్వం చేపట్టనున్న జిల్లాల విభజనలో నగరి తిరుపతి జిల్లాలో కలిపేస్తే, పుంగనూరు అన్నమయ్య జిల్లాలో కలసిపోతే 22 మండలాలకే పరిమితం కావాల్సి వస్తుంది.

జిల్లాల విభజనతో విద్య, వైద్య, పారిశ్రామిక, పర్యాటక ప్రాంతాలను కొల్పొయిన చిత్తూరు మరోమారు పరిపాలన సౌల్యం పేరిట ప్రభుత్వం చేపడుతున్న విజనతో చిక్కిపోనుంది. ఈ మేరకు ఇప్పటికే కసరత్తు మొదలైంది. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ కోసం మంత్రివర్గ సభ్‌కమిటినీ ఏర్పాటు చేశారు. పుంగనూరు నియోజవర్గంలోని ఆరు మండలాలను మదనపల్లి రెవెన్యూ మార్చేందుకు రెవెన్యూ శాఖ నోటిఫికేషన్ జారీ చేసి ప్రజల అభిప్రాయాలను సేకరించింది. పుంగనూరు ఆరు మండలాలు అన్నమయ్య జిల్లాలో కలిపిస్తే నింద్ర, విజయపురం మండలాలు తిరుపతి ఇజల్లాలో కలిపేస్తే చిత్తూరు జిల్లా 22 మండలాలకే పరిమితం కావాల్సి వస్తుంది. ఇప్పటికే తిరుపతి ప్రత్యేక జిల్లా విడిపోయాక చిత్తూరు విద్య, వైద్యం, పారిశ్రామికంగా వెనుకబడింది. జిల్లా కేంద్రంలో ఒక్క యూనివర్శిటీ కూడా లేదు. సహకార షుగర్ ప్యాక్టరీ, విజయ సహకార డెయిరీ న్యాట్రిన్ ఫ్యాక్టరీ మూతపడ్డంతో ఉపాధి అవకాశాలు అంతతమాత్రంగా ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలను అభివృద్ధి చేసేలా నిధులు కేటాయించాలని జిల్లా ప్రజానీకం కోరుతోంది.

ప్రజల సౌలభ్యం దృష్టిలో పెట్టుకోవాలి..

- వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కన్వీనర్

జిల్లాల పున్వర్విభజన పేరిట ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజకీయ స్వార్థం కోసం కాకుండా ప్రజల జీవన ప్రమాణాల పెంపు, భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాల విభజన చేపట్టాలి. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలి. శాస్త్రీయ పద్ధతిలో విభజన అనేది ఉండాలి. స్వార్థరాజకీయాల కోసం విభజనలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు. జిల్లా విభజన తరువాత విద్య, వైద్య, పారిశ్రామికంగా వెనుకబడిన చిత్తూరు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేలా ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా పరిశ్రమలను ఏర్పాటు చేయాలి.

వరసిద్ధుడికి పట్టు వస్త్రాలు సమర్పణ

పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావు

ప్రజాశక్తి- ఐరాల: శ్రీకాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి వారి దేవస్థానం నుండి స్వామివారికి సాంప్రదాయంగా పట్టువస్త్రాలను దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాస్ రావు అందజేశారు. ఆయన కుటుంబ సమేతంగా దేవస్థానం అతిథిగృహం నుండి మేల తాళాల నడుమ ఆలయానికి విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. వీరికి దేవస్థానం ఈవో పెంచల కిషోర్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. డీఈవో సాగర్ బాబు, శ్రీశైల దేవస్థానం ఏఈఓ హరిదాస్, కాణిపాకం దేవస్థానం ఏఈవోలు ఎస్వి. కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ధనంజయ, ప్రసాద్, ధనపాల్, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, బాల రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

రథోత్సవం ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఈవో

శ్రీకాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా 3వ తేదీ బుధవారం రథోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో పెంచల కిషోర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రథోత్సవం సందర్భంగా విస్తృత ఏర్పాట్లు నిర్వహించడం జరుగుతుందని, ఆలయంలో విదేశీ పుష్పాలతో అలంకరణలు చేయడం జరిగింది. మంగళవారం రథం తిరుగే ప్రదేశాల్లో దేవస్థానం ఈవో, కాణిపాకం ఎస్సై, ఐరాల ఎంపీడీవో ధనలక్ష్మి కాణిపాకం గ్రామ పురవీధుల్లో తిరిగి పరిశీలించడం జరిగిందన్నారు. ఈఈ వెంకట నారాయణ, ఇంజనీరింగ్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పంలో కొబ్బరి రైతులకు అవగాహన

ప్రజాశక్తి- కుప్పం: ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కుప్పంలో కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, కొబ్బరి అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ.. కొబ్బరి సాగును అభివృద్ధి చేసి, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా రైతుల ఆదాయం పెంపుదలకు ప్రభుత్వం కృషి చేస్తుంది. కుప్పం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీను రైతులు మరింతగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు మాజీ ఎమ్మెల్సీ గోనివారి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్, రెస్కో చైర్మన్ ప్రతాప్, మార్క్ కమిటీ వైస్ చైర్మన్ శరవణ, సత్యేంద్ర శేఖర్,ఆనంద్ రెడ్డి, రెస్కో వైస్‌చైర్మన్ విశ్వనాథ్, చంద్రకళ, మోహన్, ఎడిహెచ్ పల్లవి రైతులు పాల్గొన్నారు.

సరోగసి సెంటర్లు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఏఆర్‌టి, సరోగసి సెంటర్లు నిబంధనలు తప్పక పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి తెలిపారు. జిల్లాలోని ఏఆర్‌టి, సరోగసి సెంటర్లు రెగ్యులేషన్ యాక్ట్‌లను తప్పక పాటించాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఐవిఎఫ్, ఐసిఐఎస్ వంటి చికిత్సలు కేవలం నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో మాత్రమే జరపాలన్నారు. ఎగ్స్, వీర్యం, బ్రుణాల విక్రయం పూర్తిగా నిషేధమన్నారు. కేవలం సరోగసికు మాత్రమే అనుమతి ఉందని, వాణిజ్య సరోగసికి అనుమతి లేదని స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో ఏఆర్‌టి లెవెల్ 1 కింద 5, ఏఆర్‌టి లెవెల్ టు కింద 3, ఏఆర్‌టి బ్యాంకు కింద 1 చెప్పున మొత్తం తొమ్మిది నమోదు అయ్యాయని, ఇంక ఎవరైనా ఏఆర్‌టి, సరోగసి కింద నమోదు కావలసినవారు వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సంప్రదించాలని కోరారు. ఐవిఎఫ్, ఐసిఐఎస్ వంటి చికిత్సలు కేవలం నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో మాత్రమే జరపాలన్నారు.

ఆర్ఎంపి సెంటర్లపై తనిఖీలు

24 క్లీనిక్‌లు మూసివేత

ప్రైవేటు వైద్యశాలలను తనిఖీ చేస్తున్న అడిషల్ డిఎంఅండ్ హెచ్ఒ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆదేశాల మేరకు మంగళవారం ఆర్ఎంపి వైద్యులపై అడిషల్ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ వెంకట ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో అన్ని ప్రైవేటు, ఆర్ఎంపి కేంద్రాలపై కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హత లేని, రిజిస్టర్ కానీ, ఆర్ఎంపి, పిఎంపి కేంద్రాల పైన అసెంబ్లీ కేంద్రాల వారిగా ప్రత్యేక తనిఖీ నిర్వహించి ఆంధ్రప్రదేశ్ క్లినికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుని వారి క్లినిక్‌ను మూసివేయడం జరిగిందని తెలిపారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఏడు మంది ప్రత్యేక అధికారులను నియమించి ఒకే రోజున మూకుమ్మడి తనిఖీలు నిర్వహించి జిల్లా మొత్తంలో 76 కేంద్రాలలో తనిఖీ చేసి 24 క్లినిక్లను సీజ్ చేశారు. ఈ ప్రత్యేక తనిఖీని జిల్లా మొత్తం నిర్వహించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి నివేదిక సమర్పించారు.

ఆశాలకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి- ఐరాల: ఆశా డే సందర్భంగా మంగళవారం ఐరాల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో ఆశాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డప్ప మాట్లాడుతూ అందరికీ పౌష్టికరమైన ఆహారం, సమతుల్య ఆహారం గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి మనిషికి సరిపడా రోగనిరోధక శక్తి ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఆశా కార్యకర్తలకు పల్లెల్లో గర్భవతులను గుర్తించడం, అవసరమైన వైద్యపరీక్షలను నిర్వహించాలన్నారు. సిహెచ్ఓ ఆదిలక్ష్మి, సూపర్వైజర్ చిన్నమ్మ, హెల్త్ అసిస్టెంట్ మునిరత్నం, ఎంఎల్‌హెచ్‌పి పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మంగళవారం ఆశా డే సందర్భంగా డాక్టర్ విజయచంద్ర, డాక్టర్ అరుణ కుమార్ ఆధ్వర్యంలో ఆశాల కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలు పల్లెల్లోని వారందరికీ ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని, గర్భిణులు, శిశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, రోగుల్ని గుర్తించి సమయానికి వైద్యం అందించాలని తెలిపారు.

తవణంపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో ఆశా డే సందర్భంగా వైద్య అధికారి ప్రియాంక ఆశాల విధులు, హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎమ్స, ఆశాలు, కోర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.సద్దాం, ఓఆర్‌డబ్ల్యు ద్రాక్షాయిని, సుజాత పాల్గొన్నారు.



పాడి రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో పాడి రైతులకు విరివిగా రుణాల అందజేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోనే ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు రుణాలు అందజేయడంలో లబ్ధిదారులు ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఇన్చార్జి జెడి ఆరిఫ్, పశుసంవర్ధక శాఖ డాక్టర్లు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల జీవనోపాధి, స్థిరమైన ఆదాయం వచ్చేలా పశుసంవర్ధక శాఖల అధికారులు పనిచేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. తమ శాఖల ద్వారా అమలు పరిచే సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, పట్టణ ప్రాంతాల్లో నే కాకుండా మారుమూల గ్రామాలకు వెళ్లి ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించినప్పుడే జిల్లా యంత్రాగంపై ప్రజలలో నమ్మకం కలుగుతుందన్నారు. పశుసంవర్ధక శాఖ ఏడీల ద్వారా వారి పరిధిలో ఉన్న రైతుల్లో పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతుల

బ్యాంకు అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

జాబితాను సిద్ధం చేయాలని అందుకు అనుగుణంగా అవసరమైన ఆర్థికసాయం అందించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులతో ప్రత్యక్షంగాను, సంబంధం కలిగి ఉండాలని పశు సంవర్ధక అధికారులను ఆదేశించారు. పాడిపైన ఆసక్తి కలిగి ఉన్న రైతులు జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒక్క పాడి ఆవు ఉన్న రైతులను గుర్తించాలని అలాగే రెండు పాడి ఆవులు రైతులను గుర్తించాలి సమగ్ర నివేదికను తయారుచేసి సంబంధిత ఆయా మండలాల ప్రధాన కేంద్రాలలో ఉన్న బ్యాంక్ మేనేజర్లతో పాడి రైతుల రుణ సౌకర్యంపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. జాబితాలో ఉన్న రైతులు అర్హత పొందిన రైతులను జాబితా సిద్ధం చేయాలని, వివిధ కారణాల వలన పాడి రైతులు తిరస్కరణకు గురైన వివరాలతో కూడిన జాబితా సిద్ధం చేయాలన్నారు. జిల్లాస్థాయిలో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కమిటీకి సంబంధించిన ఇది రెండవ సమావేశం అని ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అసిస్టెంట్ ఎల్‌డిఎం తరుణ్‌కుమార్, 32 మండలాల పశు సంవర్ధక శాఖ సిబ్బంది, డాక్టర్లు, వివిధ బ్యాంకుల తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభించిన కలెక్టర్

కొత్త అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

జిల్లాలో పాత అంబులెన్స్‌ల స్థానంలో కొత్త అంబులెన్స్‌లు తీసుకువచ్చి ప్రజలకు అత్యవసర సేవలు అందించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం ప్రాంగణంలో కొత్త అంబులెన్స్‌ను కలెక్టర్, ఎంఎల్ఏ గురజాల జగన్ మోహన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన ఆసుపత్రికి సంబంధించి పాతబడిన అంబులెన్స్‌ల స్థానంలో కొత్త అంబులెన్స్‌లను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఐఓసిఎల్ ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాంసబిలిటీ కింద త్వరలో మరొక అంబులెన్స్ రానున్నదని, దీనితో అంబులెన్స్‌ల సంఖ్య మూడుకు పెరుగుతుందన్నారు. అత్యవసర వైద్యచికిత్స రెఫరల్‌ల కొరకు వేలూర్, తిరుపతిలోని ఆసుపత్రులకు రోగులను సరైన సమయంలో తీసుకువెళ్లడానికి అంబులెన్స్‌లు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నగర మేయర్ అముద, జిల్లా ఎన్టీఆర్ వైద్యసేవ కో ఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

వి కోటలో..

ప్రజాశక్తి- వి కోట: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని మంగళవారం మండల అధ్యక్షులు ఏవీ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ కూడలిలో జనసేన కార్యకర్తలు అభిమానులు భారీ కేక్ కట్ చేసి, పంచిపెట్టి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో కూటమి నేతల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, ఓఆర్ఎస్ జ్యూస్ ప్యాకెట్లను అందజేశారు. అలాగే అంబేద్కర్ సర్కిల్‌లో పేదలకు అన్నదానం చేపట్టారు. పలమనేరు నియోజకవర్గం జిల్లా కార్యదర్శి పూలచైతన్య మోహన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి, రెడ్డిభాస్కర్, ఉపాధ్యక్షులు అయాజ్ బాషా, మిథున్, ధనుంజయ్ గౌడు, లోకేష్ పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సంతపేట క్లస్టర్ ఇంచార్జ్ వీరం వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జనసేన రాష్ట్ర కార్యదర్శి పిఓసి సభ్యురాలు ఆరణి కవిత పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంతపేట రాజేష్, అంజాద్, ముబారక్, ఖాదర్, కుమార్, దుర్గా, నాని, నరసింహ, మోహన్ కృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం మండలంలోని పచ్చికాపల్లంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జనసైనికులు రక్తదానం చేశారు. నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి డాక్టర్ పొన్నా యుగంధర్, టిడిపి ఇంచార్జి మోహన్ మురళి, జయరామరెడ్డి, ఆర్కాడు నితీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

కుప్పం: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని కుప్పంలో జనసైనికులు ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, కడా చైర్మన్ డాక్టర్ సురేష్, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నరేష్ నేతృత్వంలో భారీ కేక్ కోసి పంచి పంచి పెట్టారు. బైక్ ర్యాలీతో అడవిబూదుగూరు గ్రామానికి చేరుకుని జనసేన జండా ఆవిష్కరించారు. టిటిడి బోర్డ్ సభ్యుడు శాంతారామ్, రెస్కో చైర్మెన్ ప్రతాప్, రెస్కో డైరెక్టర్లు అమీర్, తులసి, పాండు, రూపేష్ పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరులో మంగళవారం స్థానిక టవర్ క్లాక్ వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



వెదురుకుప్పంలో..

కానిస్టేబుల్ వైద్య పరీక్షల్లో స్వల్ప మార్పు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఎంపికైన అభ్యర్థుల వైద్యపరీక్షల్లో స్వల్ప మార్పు చేసిన్నట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ నెల 2 నుండి 7వ తేదీ వరకు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 5వ తేదీ వైద్య పరీక్షకు హాజరుకావలసిన పురుష అభ్యర్థులు (సివిల్ అండ్ ఎపిఎస్పీ) 4094065 నుండి 4174863 వరకు వారి వైద్యపరీక్షలు ఈనెల 8వ తేదికి మార్చిన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, 7న వైద్యపరీక్షకు కేటాయించబడిన పురుష అభ్యర్థులలో 4254681 నుండి 4344024 వరకు అభ్యర్థుల వైద్య పరీక్ష తేదీని 9వ తేదీకి 4347758 నుండి 4504895 వరకు అభ్యర్థుల వైద్యపరీక్ష తేదీని 10వ తేదికి మార్చిన్నట్లు తెలిపారు. వైద్య పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమవెంట హాల్ టికెట్లు, ఆధార్ కార్డ్ మరియు కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు 2 తీసుకురావాలని కోరారు.

సోలార్ ప్రాజెక్టు కోసం భూముల పరిశీలన

సోలార్ ప్రాజెక్టు కోసం భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో

ప్రజాశక్తి- యాదమరి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీఎం కుసుమ సోలార్ ప్రాజెక్టుకు భూములను చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. యాదమరి మండలం దాసరపల్లి గ్రామంలోని ఎండోమెంట్ చెందిన భూములను పరిశీలించి భూములకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. యాదమరి తహశీల్దార్ పార్థసారథి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, మండల సర్వేయర్ తులశీధర్, దాసరపల్లి విఆర్ఓ సురేష్, సుబ్బయ్య, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

13న లోక్ అదాలత్

జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోండి: సీనియర్ సివిల్ జడ్జి భారతి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాజీమార్గమే రాజమార్గంగా ఈనెల 13వ తేదీన లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి భారతి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కోర్టులోని డిఎల్ఎస్ఏ సెక్రటరీ తన ఛాంబర్‌లో ఈనెల 13న నిర్వహించనున్న లోక్ అదాలత్ కార్యక్రమంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్ఎస్ఏ సెక్రటరీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గంగా గుర్తించి జిల్లా కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ప్రీలిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవడానికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలా కాలంగా పరిష్కారం కానీ అనేక కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోచ్చు అన్నారు. బ్యాంకు కేసులు, ఆక్సిడెంట్‌లు, ఇన్సూరెన్స్ కేసులు, వివాహ సంబంధ కేసులు, సివిల్, చిన్న పాటి క్రిమినల్ కేసులకు సత్వర న్యాయం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇరు వర్గాల వారికి కౌన్సిలింగ్ ఇప్పించి రాజీ అనంతరం కేసు కొట్టివేయడం జరుగుతుందన్నారు. మండల, జిల్లా స్థాయిలో ప్రతి రోజూ లోక్ అదాలత్ కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆర్థిక బకాయిలపై కేబినెట్లో ఆమోదం తెలపాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలపై కేబినెట్లో ఆమోదం తెలపాలని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ వీ.రెడ్డిశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈనెల 4వతేదీ జరుగే కేబినెట్ సమావేశంలో ఇతర అంశాలతో పాటు ఉద్యోగుల ఆర్థిక అంశాలను కూడా అజెండాలో చేర్చాలని ప్రభుత్వ ముఖ్యకార్యదర్శిని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న మేనిఫెస్టోలో ఉద్యోగులకు ప్రకటించిన వాటిలో ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి దసరా పండుగ కానుకగా పిఆర్సి చైర్మన్‌ను నియమించి తాత్కాలిక భృతి 30 శాతం ప్రకటించాలని కోరారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన 105 రకాల ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై స్పష్టత తెలపాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపైన ఉందన్నారు. క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగుల పెండింగ్ బకాయిల పట్ల స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే తగు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

మహానేతలకు ఘన నివాళి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక డిసిసిబి ఆవరణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి చిత్తూరు నియోజవర్గ ఇన్‌ఛార్జి విజయానందరెడ్డి నేతృత్వంలో, సంతపేటలో నాయకులు జ్ఞానజగదీష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళ్ళు అర్పించి రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్ఞానజగదీష్ మాట్లాడుతూ మహానేత వైఎస్ఆర్ అమలు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజల గుండేల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో తండ్రికి మించిన తనయుడిగా ప్రజాసంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నాయకులు పురుషోత్తంరెడ్డి, హరిణిరెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

సాంకేతిక లోపం..

- నెల రోజులుగా పనిచేయని కంప్యూటరు
- సచివాలయంలో అవస్థలు
- స్పందించని అధికారులు
- నిరాశతో వెనుతిరుగుతున్న స్థానికులు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: సచివాలయంలో సాంకేతిక లోపంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సచివాలయానికి వివిధ సమస్యలతో వచ్చే ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలో తెలియక తికమక పడుతున్నారు. సమస్యల పరిష్కారం కోసం సచివాలయానికి వస్తున్న ప్రజలు పరిష్కారం కాకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. సచివా లయానికి వచ్చే ప్రజలు తమ సమస్యలు అపరిష్కృతంగా వున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాంకేతిక లోపం..

వెదురుకుప్పం మండలం, మాంబేడు గ్రామంలో సచివాలయం వుంది. ఈ సచివాలయంలో ఉన్న కంప్యూటర్ నెల రోజులుగా పనిచేయడం లేదు.. పలు సమస్యల పరిష్కారానికి వచ్చే ప్రజలు పరిస్థితిని చూసి నిరాశతో వెను తిరుగుతున్నారు. దీనికి తోడు నెట్ సమస్య తోడు కావడంతో సచివాలయ సిబ్బంది ఏమి చేయాలో తెలియక అయోమయంలో పడుతున్నారు.

సచివాలయంలో అవస్థలు

మాంబేడు సచివాలయం మండలంలో పెద్ద సచివాలయం.. ఎక్కువ రెవెన్యూ గ్రామాలు ఉన్న పంచాయతీ.. దీని పరిధిలో 15 వేల మందికి పైనే జనాభా వున్నారు. నిత్యం సమస్యల పరిష్కారానికి అధిక సంఖ్యలో స్థానికులు ఇక్కడికి వస్తుంటారు. కంప్యూటరు నెల రోజులకు పైగా పనిచేయకపోవడంతో ప్రజలకు సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోతున్నాయని సిబ్బంది వాపోతున్నారు.

మాంబేడు పంచాయతీలో నెల రోజులుగా పనిచేయని కంప్యూటరు

స్పందించని పై స్థాయి అధికారులు

మాంబేడు సచివాలయంలో నెల రోజులకు పైనే కంప్యూటరు పనిచేయడంలేదని, నెట్ సమస్య వుందని పై స్థాయి అధికారులకు, ఎంపిడివోకు చెప్పినా ఎలాంటి స్పందన లేదని సచివాలయ సిబ్బంది వాపోతున్నారు. ఈ కారణంగా ప్రజల సమస్యలు పేరుకు పోయితున్నాయని పై అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, స్థానికులు కోరుతున్నారు.

క్రైం న్యూస్

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి
ఇద్దరికి గాయాలు

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఆనంద్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందగా, ఇద్దరు గాయపడిన సంఘటన మంగళవారం చిత్తూరు పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చిత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహిస్తుండడంతో బ్యానర్లు, హోర్డింగ్ ఏర్పాటు కోసం వేలూరు నుండి మేస్త్రి ద్వారా కొందరు యువకులను చిత్తూరుకు తీసుకొచ్చారు. హై రోడ్డులోని ఎస్‌బిఐ బ్యాంకు ముందు తమిళనాడు వేలూరు నుండి వచ్చిన యువకులు భారీ కట్ అవుట్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగల తగలడంతో ముగ్గురు యువకులు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. విద్యుత్ శాఖకు గురైన యువకులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా వేలూరుకు చెందిన ఆనంద్ (19) మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మరో ఇద్దరి యువకులకు గాయాలు కావడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చిత్తూరు నగరం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు..చిత్తూరు నగరం కట్టమంచి దళితవాడకు చెందిన మోహన్ (54) కట్టమన సమీపంలోని వ్యవసాయ పొలాల్లో తన పంచెను చెట్టుకు కట్టి ఉరి వేసుకొని మృతి చెందాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన మోహన్‌కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు పోలీసుల విచారణలో తెలిసింది. గొడవల కారణంగా మృతుడి భార్య పుట్టింటికి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆశ వర్కర్‌ను సన్మానిస్తున్న వైద్యులు

ఆశా వర్కర్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి -గంగవరం: 2025 సంవ త్సరం ఉత్తమ సేవలు అందించి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఇటీవల ఉత్తమ సేవా అవార్డు పొందిన గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్ కలగ టూరు గ్రామానికి చెందిన సుమిత్ర ను సోమవారం ఘనంగా సన్మానించారు. స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రంలో గంగవరం మండల ప్రధాన వైద్యులు డాక్టర్ జె శ్రీనివాసులు, వైద్యులు డాక్టర్ లహరి వైద్య సిబ్బంది ఆమెను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సుమిత్రను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ప్రజలకు సేవ చేసి అవార్డులు అందుకోవాలని సూచించారు. సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి వచ్చి చికిత్స కోసం వచ్చిన వారికి తమ సొంత వారిగా భావించి తక్షణం వైద్యం అందించాలన్నారు.

రైతులకు సలహాలు, సూచనలు ఇస్తున్న వ్యవసాయ సంచాలకులు

రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి
వ్యవసాయ సంచాలకులు ఉమ

ప్రజాశక్తి -యాదమరి: రైతులు తప్పనిసరిగా వారు పండించిన పంటలకు ఈ గ్రాఫ్ నమోదు చేసుకోవాలని చిత్తూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఉమ తెలిపారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రతి పంటను తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో యాదమరి వ్యవసాయ అధికారి దీప, అగ్రికల్చర్ రైతుసేవాకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్లాసులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఎస్ ఆర్ కండ్రిగలో బాల్య వివాహాల నిర్మూలన పిల్లల మహిళల భద్రత గురించి కేజే పురం మహిళా పోలీస్ భారతి అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు 70 మంది విద్యార్థులకు గ్లాసులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిత, ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పాఠశాల చైర్మన్ జయచిత్ర, ఉపాధ్యాయులు కుమార్, రమేష్, మోహన్, నరేష్, గ్రామ సచివాలయ సిబ్బంది అరుణ చంద్ర పాల్గొన్నారు.

అధికారుల మాయాజాలం !

- యూరియా కొరత
- వచ్చిన అర్ధగంటకే మాయం
- కావలసిన వారికే అందించిన వైనం
- నిరాశతో వెనుతిరిగిన రైతులు

ప్రజాశక్తి- గంగవరం: మండలంలో ఈ ఏడాది వర్షం పడడంతో రైతులు ఎంతో ఆశతో వరి నాట్లు నాటారు. అధిక స్థాయిలో సాగు చేయడంతో యూరియా ఎరువుల అవసరం వచ్చింది. అయితే నెల రోజులు అవుతున్నా యూరియా దొరకలేదు..ఈ నేపథ్యంలో యూరియా కరువు సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రానికి సోమవారం పెద్ద మొత్తంలో ఎరువులు పంపింది. అయితే ఆ ఎరువులు అర్ధగంటలోపే అధికారులు మాయం చేశారు. కొంత మందికి మాత్రమే ఇచ్చి, తమకు కావల్సిన వారికి మిగిలిన బస్తాలు పంపిణీ చేశారు. దీంతో రైతులు నిరాశతో వెనుతిరగాల్సి వచ్చింది.

వచ్చిన అర్ధగంటకే మాయం

గంగవరం రైతుసేవా కేంద్రానికి యూరియా వచ్చిందన్న ఆశతో రైతులు ఉదయం ఏడు గంటల నుండి టోకన్ల కోసం కార్యాలయం దగ్గర పడిగాపులు కాశారు. అధికారులు వచ్చిన అర్ధగంటలోపే అయిపోయాయని చేతు లెత్తేయడంతో విధులేని పరిస్థితిలో వెను తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది.

రైతులకు నిరాశ

గత ఏడాది కంటే ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు పడి చెరువులు నిండడంతో రైతులు అధిక సంఖ్యలో సుమారు 10 వేల హెక్టార్లలో వరి నాట్లు నాటారు. ఈ నేపథ్యంలో యూరియా కోసం గత నెల రోజులుగా నిరీక్షించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతు సేవా కేంద్రానికి 450 బస్తాల యూరియాను పంపింది. అధికారులు 350 బస్తాలకు మాత్రం టోకెన్లు ఇచ్చి మిగతా బస్తాలను అధికారులకు తమకు కావలసిన వారికి అందించారు. అయితే మంచి ఎండలో క్యూలో నిలబడి పడిగాపులు కాస్తున్న రైతులు ఇదేమిటి? అని నిలదీయడంతో చివరికి అయిపోయాయి!' అని అధికారులు చెప్పిన సమాచారంతో

నిరీక్షిస్తున్న రైతులు

రైతులు నివ్వెరపోయారు. మళ్లీ యూరియా వస్తుందని పోలీసులు సర్దిచెప్పడంతో రైతులు వెనుతిరిగారు. రైలందరినీ సమానంగా చూడాల్సిన అధికారులు వంద బస్తాల టోకెన్లు తమ వద్దే దాచుకుని వారికి కావలసిన వారికి ఇవ్వడం బాధాకరమని రైతులు వాపోతున్నారు. దీనిపై వివరణ కోరేందుకు మండల వ్యవసాయాధికారిణికి విలేకరి ఫోను చేసినా స్పందించకపోవడం గమనార్హం.

టోర్నమెంట్‌లో విద్యార్థి ప్రతిభ

చెస్‌లో ప్రతిభ చూపిన నవ్య

ప్రజాశక్తి -విజయపురం (నగరి): మండ లంలోని ముడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎం నవ్య చెస్‌లో ప్రతిభ కనభరిచింది. చిత్తూరు ఓపెన్ టోర్న మెంట్ చెస్ కాంపిటేషన్‌లో పాల్గొన్న దివ్య అండర్ 15 విభాగంలో ద్వితీయ బహు మతిని కైవసం చేసుకుంది. ప్రతిభ కనభరిచిన విద్యార్థిని, కోచ్ ఆనందమోహన్‌ను, పీడీ వెంకటేశ్వర్లును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళి కృష్ణ అభి నందించారు.

గ్రీన్ అంబాసిడర్‌లకు జీతాలు చెల్లించాలి

ప్రజాక్తి -విజయపురం (నగరి) : మండలంలోని పెండింగ్‌లో ఉన్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు 18 నెలల జీతాలు చెల్లించాలంటూ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రీన్ అంబాసిడర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రన్ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. గ్రీన్ అంబాసిడర్లతో కలిసి వారి సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపీడీవో కృష్ణయ్యకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ మండల నాయకులు దేశప్ప, జోసఫ్ పాల్గొన్నారు.

ఆనందం వ్యక్తం చేస్తున్న రైతు

రెండు పెయ్యి దూడలకు జన్మ ఇచ్చిన పాడి ఆవు
ఆనందంలో రైతు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల పరిధిలోని వేపంజేరి గ్రామంలో ఓ రైతుకు చెందిన పాడి ఆవు రెండు పెయ్యి దూడలకు మంగళవారం జన్మనిచ్చింది. దీంతో ఆ రైతు ఆనందం వ్యక్తం చేశాడు. వేపంజేరి గ్రామానికి చెందిన పార్వతి, మార్కొండ రెడ్డి దంపతులు వ్యవసాయంతో పాటు పాడి ఆవులపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి ఇప్పటికే ఆవులు, దూడలు మొత్తం సుమారు 11 దాకా ఉన్నాయి. ఇందులో ఒక మూడు సంవత్సరాల ఆవుకు మొదటి ఈత పెయ్యి దూడ జన్మించింది. అదే ఆవు రెండో ఈతలో రెండు పెయ్యి దూడలకు జన్మ నిచ్చింది. ఈ సందర్భంగా పార్వతి, మార్కొండ రెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ప్రైవేట్ క్లినిక్‌ల తనిఖీ

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు నిర్వహిస్తున్న క్లినిక్‌లను మంగళవారం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ హనుమంతరావు అకస్మికంగా తనిఖీలు చేశారు. మండల కేంద్రంలో డాక్టర్‌లు మునిరాజు , గిరిరాజు, జానకి రామిరెడ్డి, దినకర్ లతో మాట్లాడి వారి వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫస్ట్ ఎయిడ్ తప్ప క్లినిక్ లో ఇతర వైద్య సేవలు ఎలాంటివి చేయరాదన్నారు. అత్యవసర పరిస్థితులు ఎవరైనా రోగు లు వచ్చినప్పుడు సమీ పం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేదంటే ప్రభుత్వ పరమైన ఆసుపత్రులకు రెకమండ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ ,సిహెచ్‌ఓ కృష్ణయ్య, హెల్త్ అసిస్టెంట్ కదిరివన్, సచివాలయం మహిళ పోలీస్ రత్న,

ఎస్‌ఆర్ పురం లో

ఆశా వర్కర్ జ్యోతి పాల్గొన్నారు.

ఎస్‌ఆర్ పురం : ఎస్ఆర్ పురంలోని పిఎంపి, ఆర్ఎంపి క్లినిక్‌లను జిల్లా ఇమ్యూనిజేషన్, నియోజకవర్గ ప్రోగ్రాం ఆఫీసర్ హనుమంతరావు తనిఖీ చేశారు. మండలం పుల్లూరు క్రాస్ రోడ్‌లో ఉన్న ఆర్ఎంపి , పిఎంపి క్లినిక్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆర్ఎంపి, పిఎంపి క్లినిక్ లలో ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, అలా కాకుండా ఇంజక్షన్, ఆపరేషన్, స్టెరాయిడ్ వంటి వి వాడితే కఠినమైన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. పుల్లూరు క్రాస్ రోడ్‌లో నాలుగు ఆర్ఎంపీ, క్లినిక్‌లను తాత్కాలికంగా మూసివేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం వైద్యాధికారి, వైద్య సిబ్బంది, సచివాలయ మహిళ పోలీస్ పాల్గొన్నారు.

జిడి నెల్లూరులో తనిఖీ చేస్తున్న వైద్యాధికారులు

పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి-సోమల: సోమల మండల విద్యాశాఖ అధికారిణి విజయ కుమారి మంగళవారం పలు పాఠశాలలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కూకటి వారి పల్లి, బోయపల్లి, నెల్లిమంద పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరిశీలించేందుకు వారితో చదివించడం, రాయించడం, ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ అలవాటయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా వండి విద్యార్థులకు వడ్డించేలా చూడాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటలతో ఆరోగ్యం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: ప్రకృతి వ్యవసాయ పంటలతో ఆరోగ్యంగా వుండొచ్చని ఎంపీడీవో పురుషోత్తం పేర్కొన్నారు. వెదురుకుప్పం మండల కార్యాలయ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పంటల ఉత్పత్తులను మంగళవారం విక్రయించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ప్రతి రైతు తన పొలంలో ప్రకృతి సిద్ధంగా పండించి, పంటల ఉత్పత్తులను తింటే ఆరోగ్యంగా ఉండొచ్చని సూచించారు. ఏపీసిఎన్ఎఫ్ మాస్టర్ ట్రైనర్ పి హనుమంత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో పండించి న పంటలు, రసాయనాలు లేని ఆహారం తినా లన్నారు. రైతులు చిన్న చిన్న సాంకేతిక పరిజ్ఞానం తెలుసు కుని పొలాన్ని బీడు లేకుండా నవధాన్యాలు చల్లుకోవడం, చీడ పీడలకు రసాయనాలు స్వయంగా చేసుకుని పంటలపై స్ప్రే చేసుకోవడం, దేశీయ ఆవుల పేడ, మూత్రం ద్వారా ఎక్కువ భూమిని సాగు చేసుకోవచ్చని తెలిపారు. తక్కువ ఖర్చులతో అధిక ఆదాయం వచ్చే విధంగా, భూమిలో సూక్ష్మ జీవులను కాపాడుకోవడం వల్ల భూసారం పెంచుకోవచ్చన్నారు. మండల కేంద్రం లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలు స్టాల్ పెడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు చెంగల్రాయరెడ్డి, నాగిరెడ్డి, చిన్నమరెడ్డి, ఐసిఆర్‌పిలు చెంచులక్ష్మి, గౌరీ, రైతులు హాజరయ్యారు.

ప్రకృతి వ్యవసాయ పంటలను ప్రదర్శిస్తున్న రైతులు

రైతులకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని గౌని తిమ్మేపల్లి, కడప నత్తం రెవెన్యూ గ్రామాల సెటిల్మెంట్ భూ సమస్యలపై మండల తహశీల్దార్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సమస్యల్లో భాగంగా జాయింట్ పట్టాదారులు విస్తీర్ణ తేడాలను, జాయింట్ ఎల్‌పిఎం నెంబర్ల సమస్యలపై తమ సమస్యలను పరిష్కారానికి 50 రూపాయలు చలానా కడితే ఎల్పీఎం నెంబర్లను వేరు చేస్తారన్నారు. రైతులు వారి సమస్యలను రెవెన్యూ అధికారులకు తెలిపి రెవెన్యూ రికార్డులలో పరిశీలించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దాము, వీఆర్వో శ్రవణ్ కుమార్, సర్వేయర్ లోకనాథం, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు మంజునాథ్ రెడ్డి, శంకరప్ప, నారాయణరెడ్డి, దామోదర నాయుడు, ధనపాల్ శెట్టి,రామచంద్ర గౌడ్, రైతుల పాల్గొన్నారు.

కేక్ కట్‌చేసి తినిపించుకుంటున్న జనసేన నాయకులు

ఘనంగా డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎస్ఆర్‌పురంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, జనసేన అధ్యక్షు లు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసేన కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు చిరంజీవి, పుల్లూరు సర్పంచ్ భవ్య, ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ జీడీ నెల్లూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్ పాల్గొన్నారు. భారీ కేక్ ను కట్ చేసి జనసేన నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మహిళలకు ప్రజలకు అన్నదానం, చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు రాజేంద్రన్, టిడిపి మండల అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ నాయుడు,జనసేన మండల అధ్యక్షులు చిరంజీవి, బిజెపి మండల అధ్యక్షులు జ్యోతి రెడ్డి, ఉపాధ్యక్షులు చార్లెస్, మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు కార్యదర్శి భరత్ ,సాయి, నాయకులు ప్రకాష్ సురేష్ సోమశేఖర్ గుణశేఖర్ జాఫర్ సుమన్ వీర మహిళ సుబ్బలక్ష్మి, జనసేన కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సహ చట్టంపై చిత్తశుద్ధి ఏది?
అధికారి మారినా బోర్డులో పేరు మార్చరు..



ప్రజాశక్తి -గుడిపాల: అధికారి మారినా పేరు మార్చే ఓపిక గుడిపాల తహశీల్దారు కార్యాలయం సిబ్బందికి లేదని దీన్ని పరిశీలిస్తే తెలుస్తుంది.. సహ చట్టంపై వీరికి ఎంత బాధ్యత ఉందో అని.. ఎంత మేరకు ప్రజలకు సమాధానం చేరవేస్తున్నారని అర్థమవుతుంది. తహశీల్దారు కార్యాలయం ముందు సమాచార హక్కు చట్టం బోర్డులో బదిలీపై వెళ్లిన తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు ఇద్దరి పేర్లు మార్చకపోవడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు, అర్జీదారులు సమాచార హక్కు చట్టానికి దరఖాస్తు చేసుకునే అధికారి ఎవరని ప్రశ్నార్థకంగా తయారైంది. డిప్యూటీ తహశీల్దారులకు ఉద్యోగోన్నతులు రావడంతో గుడిపాల మండలానికి తహశీల్దారుగా శ్రీనివాసులు వచ్చారు. తహశీల్దారు వచ్చి రెండు నెలలు రోజులు గడుస్తున్నా గుడిపాల తహశీల్దారు కార్యాలయం ముందు ఉన్న సమాచార హక్కు చట్టం బోర్డులో సమాచార అధికారి పేరు, అప్పిలేట్ అధికారి పేరు ఇప్పటివరకు మార్చలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయం ముందు ఉన్న బోర్డులో సంబంధిత అధికారుల పేరు నమోదు చేసి సమాచార హక్కు చట్టం పైప్రజలకు పూర్తిస్థాయి లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. సంబంధిత అధికారులు స్పందించి నూతనంగా వచ్చిన అధికారుల పేర్లు నమో దు చేయాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి -శాంతిపురం: మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పలు ప్రాంతాల్లో మండల వైసిపి నాయకులు మంగళవారం ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మండల వైసిపి కన్వీనర్ బుల్లెట్ దండపాణి , మాజీ రెస్కో చైర్మన్ చక్రపాణి రెడ్డి, స్థానిక సర్పంచ్ ఏవి జయరాం, మండల నాయకులు మురళీమోహన్ రెడ్డి, చలపతి, విజయ్ కుమార్, భాస్కర్ రెడ్డి, లోకేష్ రెడ్డి, కోదండ రెడ్డి పాల్గొన్నారు.

విజయపురం : మండలంలోని ఇల్లత్తూ రు గ్రామస్తులు వైసిపి నాయకుల ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా వై ఎస్ ఆర్ వర్ధంతి ని నిర్వహించారు. వైస్ ఎంపీపీ, మండల కన్వీనర్, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంజు బాలాజీ, మండల నాయకులు జె గోపిరాజు, రైతు విభాగ అధ్యక్షుడు గుణశేఖర్ రెడ్డి, నర్సరాజు, శేఖర్ రాజు, సుబ్బు, సతీష్ యాదవ్, మణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయపురంలో నివాళులర్పిస్తున్న నాయకులు

గుడిపల్లి: గుడిపల్లి మండలంలో వైసిపి నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కృష్ణమూర్తి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నాగభూషణం, వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కృపాలక్ష్మి అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట వైఎస్ఆర్ విగ్రహానికి ముఖ్య అతిథి కృపాలక్ష్మి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బ్రెడ్‌లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ సిడిసిఎంఎస్ చైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, సీనియర్ నేత గుణశేఖర్ రెడ్డి అన్నారు. వైసిపి మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ సిడిసిఎంఎస్ చైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, సీనియర్ నేత గుణశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ముని రాజారెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, ఆంబోదరపల్లి బాబురెడ్డి, స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఏకాంబరం, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మండలంలోని తూగుండ్రం బజారు వీధిలో వైయస్సార్ వర్ధంతి సందర్భంగా వైసిపి సీనియర్, బీసీ సెల్ నాయకుడు చిట్టిబాబు మొదలి, వైసిపి యువ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకుడు జాన్ సుందరం, తూగుండ్రం సర్పంచ్ శ్రీ బాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.

యాదమరి: మాజీ జడ్పీటీసీ కొణాపల్లి మనోహర్ ఆధ్వర్యంలో మంగళవారం వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రవీంద్రబాబు, హరణారాయణ రెడ్డి, సర్పంచ్ లు కరుణాకర్, మనివేల్, పరందామ గౌడ్, రమేష్, కోటేశ్వర, ఎంపీటీసీ దుర్వాసుల, పాల్గొన్నారు.

ప్రజాశక్తి -విజయపురం (నగరి),: వైఎస్ఆర్‌కు మాజీ మంత్రి ఆర్‌కె రోజా సోదరుడు కుమారస్వామి రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: వైసీపీ నాయకులు వైఎస్ఆర్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి అర్బన్ ప్రెసిడెంట్ హేమంత్ రెడ్డి , రూరల్ ప్రెసిడెంట్ బాలాజీ నాయుడు, చెంగారెడ్డి పాల్గొన్నారు.

రామకుప్పం: రామకుప్పం పొలిమేరలోని వైయస్సార్ సర్కిల్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ విజలాపురం బాబు, చంద్రా రెడ్డి, సుబ్రహ్మణ్యం, నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంపీపీ ఎం రెడ్డప్ప, వైస్ ఎంపీపీలు నారాయణ స్వామి, రూపా, జయకుమార్, స్థానిక సర్పంచ్ కె వెంకటేష్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్ ఆర్ పురం : వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ని మండల కేంద్రమైన ఎస్ఆర్‌పురం, కొత్తపల్లి మిట్ట బస్టాండ్ ప్రధాన కూడలిలో మంగళవారం నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కృపా లక్ష్మి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పాలు, పండ్లు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మణి, జనార్ధన్, డివి డిల్లెయ్య, కుప్పయ్య, గురవారెడ్డి, కాపు సంఘ అధ్యక్షులు విజయబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి సాము, గోవింద రెడ్డి, కోటిరెడ్డి బాబు, పెట్రోల్ బంక్ సుధాకర్ రెడ్డి, యేసు రత్నం, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దొరస్వామి, టీచర్ చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్ పురం లో

రొంపిచర్ల: చిచిలి వారి పల్లెలో వైఎస్ఆర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు. పెద్దమల్లెల గ్రామం నడింపల్లిలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కరీముల్లా, విజయ శేఖర్, కోట వెంకట రమణ, సూర్య నారాయణ రెడ్డి, మహబూబ్ బాషా, బావ జాన్, బాలాజీ వెంకటరత్నం, రవీంద్ర, సురేంద్ర నాయుడు, రమణయ్య పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండలంలోని కరిడి వారి పల్లి పంచాయతీలో వైఎస్ఆర్ వర్ధంతిని ఆ పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో పూతలపట్టు నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త డాక్టర్ సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా ఎంపీపీ అమరావతి వైస్ ఎంపీపీలు శిరీష్ రెడ్డి , జయ కుమార్ సర్పంచ్ ఆశ ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

సోమల: సోమలలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్ , నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ప్రభాకర్ పాల్గొన్నారు.

కార్వేటినగరం: మంగళవారం మండల కార్యాలయం ఆవరణలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ లతాబాలాజీ మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జీడీనెల్లూరు నియోజక వర్గ కన్వీనర్ కళత్తూరు కృపాలక్ష్మి, బాలాజీ, చందురాజు, లొకనాథరెడ్డి.ధనంజయవర్మ, దేవకీ లోకనాథరెడ్డి, శేషాద్రి, గోపి, వెంకటేష్, మోహనకుమారి, అంభిక, సుమతి, దేశమ్మ, గిరిజ, పలువురు సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.